# నేనువిన్న ఆకాశవాణి (నాటికా) కార్యక్రమాలు

రచన :- శ్రీ రోహిణి

ఆగస్టు 2 రాత్రి విజయవాడ కేంద్రం నుంచి "చరిత్ర కందని కొందరు" అనే నాటిక హితశ్రీ గారి రచన ప్రసారమైంది ఇందు శ్రీయుతులు నండూరి విఠల్, నండూరి సుబ్బారావు, సి. రామమోహనరావు, ఎ. మన్నార్లు వోలేటి వెంకటేశ్వర్లు, చిత్తరంజన్, పాండురంగరాజు శ్రీమతి నాగరత్నమ్మ ప్రభృతులు పాల్గొన్నారు పాడుపడ్డ కోటయొక్క గోడలు చూస్తూ దాని కాలంనాటి భోగం, రాజుల శిల్పుల, కీర్తి ప్రతిష్టలు తల్చుకుంటూ కూర్చున్న ఓ కవికి కొందరి బృందగానం వినబడ్తుంది। ఆ బృంద గానంచేసే వారందరూ ఏదో విధంగా చరిత్ర సృష్టికి కారకులే ఐనా చరిత్రకారుల దృష్టికందని కొందరుగా ఉండి పోయామనుకుండేవారు. వారు చెప్పేదంతా వింటానని కవిచేత అనిపించుకుని వారి గోడు వినిపించుకుంటారు. అవి విని కవి నిట్టూర్పులు విడుస్తాడు, నేను మిమ్మల్నందర్నీ చరిత్రలో కెక్కించేస్తానని శపథం మాత్రం చెయ్యడు. బ్రతికి పోయాం. 18 అక్షౌహిణుల సేనలోని ప్రతి ఒక్కరూ భారతంలోకి ఎక్కాలనే ప్రయత్నం, తాజ్‌మహాల్ కోసం రాళ్ళు మోసి అన్నం నీళ్ళులేక అఘోరించిన ప్రతి కూలీ చరిత్రా పేజీల కెక్కాలనే ప్రయత్నమూ ఎవరూ చెయ్యలేదు. అందాకా ఎందుకు అక్టోబరు రివల్యూషను తాలూకు ముఖ్యులు మాత్రమే చరిత్ర కెక్కారు. అందరికీ చోటు దొరకలేదు. వీరందరి కోసం అప్పుడప్పుడు కొందరైనా ఓ నిట్టూర్పు విడవడంకంటే చెయ్య గలిగిందేం లేదు నాయకత్వానికున్న విలువ ఎవరెంతగింజుకున్నా అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ అలాగే ఉంటుంది. జహాన్ని అనుయాయులుగా చేసుకుని వాళ్ళ ఒక్క త్యాగబుద్ధి నడిపి తను అనుకున్న పనుల సక్రమంగా చేసిన నాయకత్వం మాత్రమే చరిత్ర కెక్కుతుంది. ఇన్ని, తంటాలు పడక్కర్లేదు ఫాస్టాగా వచ్చి నాయకుడు హాయిగా కూచుని ఆలోచించుకోడానికి వీళ్ళు ఏర్పడ్డాయిగాని పాపం అభిమన్యుడు పద్మవ్యూహంలోకి చొచ్చుకుపోయి శత్రుసైన్యాల్ని ఒంటిగా చీల్చి చెండాడాడు కాదా ? అజంతా శిల్పాలకి ఏ కూలీ గునాలు తొల్చి పెట్టాడు ? అతె గ్జాండరు, పురుషోత్తముడు జనరల్ హెడ్ క్వార్టర్సులో ఫాను కింద కుషను కుర్చీల మీద కూచుని యుద్ధాలు నడిపించిన వారు కారే। ఎంచుకున్న విషయం ఎలా ఉన్నా నాటిక నడిపిన తీరు బాగుంది నిర్వహణ నటన అన్నీ కూడా బాగున్నాయి

ఆగస్టు 4 రాత్రి 9-30 కు విజయవాడ కేంద్రం "రఘునాథాభ్యుదయం" అనే నాటిక రెండవ భాగం ప్రసారం చేసింది. ఇది తంజావూరు సరస్వతి శీర్షిక లోది ఈ పేరు వ్రాయటం తేలికే గాని హాస్యాస్పదం ఎగిరిపోకుండా చెప్పటం కొంచెం కష్టం. ఈ పేరు చెప్పిన ప్రతివారూ ఎక్కడో అక్కడ కనీసం ఒక్కసారైనా పొత్తకందా చెప్పారు। రఘునాథరాయలుగార్ని ఇద్దరు ఆడ స్త్రీలు పొగడ్డం, వార్ని వీరు పొగడ్డం, తరువాత రామమోహనరావుగారు (వీరు ధరించిన పాత్రపేరు జ్ఞాపకంలేదు) వచ్చి పొగడ్డం అదంతా అయినాక (లేక అవకుండానేనో) చామకూర వెంకట కవిగారి పేరుతో బి. వి. రంగారావుగారు ఓ పద్యం పాడటం వారి కృతిస్వీకారానికి రేపు సభ ఏర్పాటు చెయ్యమని రఘునాథరాయలువారు సెలవివ్వటం ఇంతలో 15 నిమిషాలు ఐపోవటం ఇదీ నాటిక. ఇందులోని నటీమణుల గానానికి ప్లేబాక్ ఉపయోగించారు, ప్లేబాక్ పాడినవారి పేర్లు అందరికి తెలిసినవే గనుక చెప్పలేదు.

అగస్టు 5 రాత్రి "పక్షపాతం" ప్రసారమైంది ప్లీడర్లు తగ్గినా మాటలు సరిగా అర్థంకావు ఈ కేంద్ర నాటికల్లో. మరో కొన్నాళ్ళిలాసాగితే అర్థంకాని నాటికలకు అగ్రతాంబూలం ఇవ్వొచ్చు కేంద్రానికి.

ఆగస్టు 9 రాత్రి "ఋణం" విశ్వకవి రచనకు నాటకానుసరణ హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమైంది. బాగుంది.

ఆగస్టు 10 రాత్రి అఖిలభారత నాటక కార్యక్రమంలో విజయవాడ కేంద్రంనుంచి ప్రసారమైన "ఎర్రగన్నేరు" నాటకం కూడా రవీంద్ర కవీంద్రుల రచనకు అనుకరణయే; బాగుంది.

ఆగస్టు 11 రాత్రి హైదరాబాద్ కేంద్రం నుంచి స్త్రీపాత్ర అనే నాటిక పద్మశ్రీ స్థానం నరసింహారావుగారి నిర్వహణక్రింద ప్రసారమైంది. శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచన "మనస్తత్వాలు" లోని పాత్రల్లో ఆడఫొటోనిచూసి అనుమానాలు పడే ఆడ పాత్రలున్నా ఆ ఆడఫొటో మొగాడిదని చెప్పటంవల్ల కథ వాస్తవానికి విరుద్ధమైంది। మొగాడు ఎంత ఆడవేషం వేసుకున్నా ఆ వేషం దూరదూరాన్నుంచి చూస్తున్నంతసేపే అచ్చం ఆడదాన్లా ఉండేది. ఫోటో గ్రాఫీ కన్ను కప్పిన మొగాడి ఆడవేషం ఇంత వరకూ రాలేదు. ఈ విషయం నరసింహారావుగారికికూడా తెలుసుననుకుంటాను ఈ కారణంవల్ల నాటకంలో సిరిధనాటకంగానే ఉండి పోయింది.

Source: Press Academy Website, Chukkani, Sep 1961

Disclaimer: This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation. Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/